ChimataMusic.com

# ఒక వేణువు వినిపించెను..

**చిత్రం: అమెరికా అమ్మాయి (1976)**

**పాడినవారు: G ఆనంద్**

**గీతరచయిత: మైలవరపు గోపి**

**సంగీతం: G K వెంకటేష్**

---

**పల్లవి:**

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా..

ఒక రాధిక అందించెను.. నవరాగ మాలికా..

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా!!

**చరణం 1:**

సిరివెన్నెల తెలబోయెను జవరాలి చూపులో..

సిరివెన్నెల తెలబోయెను జవరాలి చూపులో..

నవమల్లిక చినబోయెనూ.. నవమల్లిక చినబోయెను..

చిరునవ్వు సొగసులో!!

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా!!

## <u>చరణం 2:</u>

వనరాణియే అలివేణికి సిగపూలు తురిమెనూ..

వనరాణియే అలివేణికి సిగపూలు తురిమెనూ..

రేరాణియే నా రాణికీ.. రేరాణియే నా రాణికి..

పారాణి పూసెనూ!!

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా!!

## <u>చరణం 3:</u>

ఏ నింగికి ప్రభవించెనో నీలాల తారకా??

ఏ నింగికి ప్రభవించెనో నీలాల తారకా??

నా గుండెలో వెలిగించెనూ.. నా గుండెలో వెలిగించెను

సింగార దీపికా!!

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా..

ఒక రాధిక అందించెను.. నవరాగ మాలికా..

ఒక వేణువు వినిపించెను.. అనురాగ గీతికా!!